నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
23 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

- ఒంగోలు ఎమ్మెల్యేగా నగరంలో తొలిసారి పర్యటన
- దారిపొడవునా విజయోత్సవ ర్యాలీ, బ్రహ్మరథం
- మంగమ్మ కాలేజీ వద్ద గజమాలతో ఘన స్వాగతం
- కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద నుంచి నగరంలోకి ర్యాలీ
- కాన్వాయ్‌పై దామచర్ల, రియాజ్‌ల అభివాదం
- అడుగడుగునా నేతలపై పూలవర్షం కురిపించిన శ్రేణులు
- బాణాసంచా కాలుస్తూ శ్రేణుల సంబరాలు
- ఆర్టీసి బస్టాండ్ మీదుగా ట్రంకు రోడ్డు, నెల్లూరు బస్టాండ్ మీదుగా మినీ స్టేడియం వద్దకు సాగిన ర్యాలీ

# ఎమ్మెల్యే దామచర్ల రాకతో పులకించిన ఒంగోలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి ఒంగోలుకు విచ్చేసిన దామచర్ల జనార్ధన్‌కు తెలుగు దండు బ్రహ్మరథం పట్టింది. శనివారం సాయంత్రం కుటుంబ సభ్యులతో ఒంగోలుకు చేరుకున్న దామ చర్ల కుటుంబానికి నగర శివారు ప్రాంతం మంగమ్మ కళాశాల వద్ద ఘన సాదర స్వాగతం పలికారు. గజ మాలతో ఘన స్వాగతం పలికారు. బాణా సంచా కాలుస్తూ తెలుగు తమ్ముళ్ళు సంబరాల్లో మునిగిపో యారు. అక్కడ నుండి కర్నూల్ రోడ్డు ఫ్లై ఓవర్ వద్దకు చేరుకుని అక్కడ నుండి నగరంలోకి ర్యాలీ బయలు దేరారు. కాన్వాయ్‌పై ఎమ్మెల్యే దామచర్లతో పాటు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ

మిగతా 3లో





## ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు మాగుంట శుభాకాంక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విషయాలు మాట్లాడుకున్నారు.

# విద్యుత్ శాఖ అభివృద్ధికి నాంది

- ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తాం
- జగన్ పాలనలో విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం
- విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు
- మూడు కీలకమైన దస్త్రాలపై సంతకాలు
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఉమ్మడి ప్రకాశం ఎమ్మెల్యే, ముఖ్య నేతలు



సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో వేదపండితుల ఆశీర్వచనాల మధ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గొట్టిపాటి రవికుమార్ మూడు కీలకమైన దస్త్రాలపై సంతకాలు చేశారు. తొలి సంతకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరుపై, రెండో సంతకం ప్రభుత్వ కార్యాలయాలకు దశలవారీగా



సోలార్ విద్యుత్ కనెక్షన్ల మంజూరుపై, మూడో సంతకం ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి సంబంధించిన దస్త్రంపై సంతకాలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తనకు విద్యుత్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రీతిలో

మిగతా 3లో



## రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి ఎమ్మెల్యే ఏలూరి లేఖ

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను కోరారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీలో పలు సమస్యలకు సంబంధించి లేఖలను మంత్రికి అందజేశారు. త్వరితగతిన రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ప్రధానంగా పర్చూరు నియోజకవర్గంలోని అత్యధిక సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించేందుకు, ముస్లిం సోదరులకు జీవనోపాధి పొందేలా ఆటోనగర్

మిగతా 3లో






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రిగా అనగాని సత్యప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అమరావతి సచివాలయంలో ఆయనను శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, నేతలు.

## ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్‌గా తమీమ్ అన్సారియాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పనిచేశారు. కలెక్టర్ల బదిలీలలో భాగంగా ప్రస్తుత ప్రకాశం కలెక్టర్ ఏ.ఎస్. దినేష్‌కుమార్ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.



## రైల్వే స్టేషన్ ముందు గుర్తు తెలియని మృతదేహం లభ్యం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రైల్వే స్టేషన్ ముందు 22.06.2024న ఉదయం గుర్తు తెలియని మృతదేహం కనిపించింది. స్థానికులు పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వారు వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతని వివరాలు తెలియరాలేదు. ఇతని కుడి చేతిపై అమ్మ నాన్న అని పచ్చ బొట్టు వేసి ఉన్నది.ఈ వ్యక్తి మృతదేహం ప్రస్తుతం బాపట్ల ఏరియా వైద్యశాల పోస్టుమార్టం రూమ్ నందు భద్రపరిచారు. ఇతని ఆచూకీ తెలిసిన వారు బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావు కి 9440796171, 08643-224036 ఫోన్ చేసి తెలియపరచగలరు అని కోరారు.

## మున్సిపల్ కమిషనర్ ను ఆహ్వానించిన ఉమారెడ్డి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయం నందు ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు బాపట్ల మున్సిపల్ కమిషనర్ బొజ్జ శ్రీకాంత్ ను కలిశారు. బాపట్ల మండలం కొండుబోట్లపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ మహాలక్ష్మి శ్రీ వరసిద్ధి వినాయక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ సముదాయం ప్ర ప్రథమ ప్రతిష్టోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ వ్యవస్థాపక శాశ్వత ధర్మకర్త డాఎఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు. ఎమ్మెల్సీ 24.06.2024 సోమవారం జరుగు కార్యక్రమానికి బాపట్ల మున్సిపల్ కమిషనర్ బొజ్జ శ్రీకాంత్ ను ఆఫీసు నందు కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## బాపట్ల ఫార్మసీ కాలేజ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీ 30 సంవత్సరములు తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా జరుపుకున్నారు. అల్యూమిని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వి.సాయి కిషోర్ మాట్లాడుతూ 1995లో స్థాపించి 29 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల పాల్గొని మాకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుని పాత జ్ఞాపకాలు పంచుకున్నాము. విచ్చేసిన పూర్వ విద్యార్థులు తమ తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ జీవితంలో ఎలా ఎదిగామో వివరించారు. కాలేజీని ఇన్నేళ్ల తర్వాత చూడటం తోటి విద్యార్థిని విద్యార్థులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కాలేజీలోనే అధ్యాపకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలకృష్ణ మూర్తి పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో ఎల్లవేళలా ముందు ఉంటామని పేర్కొన్నారు. ఇకనుండి తరచూ ఇటువంటి కార్యక్రమాలు జరిపి తద్వారా రానున్న కాలంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉపాధి ఉద్యోగాలలో అవగాహన కల్పించుతామని తెలియజేశారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు బొల్లా శ్రీనివాసరావు ఎండి, (వల్లభ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ )ఏ.సుధాకర్ (రీసెర్చ్ సైంటిస్ట్ డాక్టర్ రెడ్డి లాబరేటరీస్)వై.ప్రశాంత్ ఏజీఎం (మైలాన్ ఫార్మాసిటికేల్ ప్రైవేట్ లిమిటెడ్ )జి. మధుసూదన్ రావు అసిస్టెంట్ మేనేజర్ (మైలాన్ ఫార్మసిటికల్ ప్రైవేట్ లిమిటెడ్ ) బి ఈ సి ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ 1. దొప్పలపూడి రామ్మోహన్రావు,2. జి. దిలీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కె. హరి పద్మ ప్రసాద్, ట్రెజరర్ టీ. రామకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# కాలుతున్న చెత్త- కమ్ముకున్న పొగ





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం జమ్ములపాలెం రోడ్డు పక్కన నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్ ఎదురు గల స్థలము 19 ఎకరాల విస్తీర్ణంలో డంపింగ్ యార్డ్ చెత్త గత వారం రోజులుగా తగలబడుతు పురపాలక సంఘం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నిన్న మంటలను అదుపులోకి తీసుకువచ్చారు ఫైర్ సిబ్బంది.పరిసర ప్రాంతాలలో నివసించే జనాలు మున్సిపాలిటీ డంపింగ్ యార్డు తగలబడుతూ వచ్చే పొగతో ఈ ఏడు రోజులు అల్లాడిపోయారు. ఆ రహదారిలో ప్రయాణం చేసే వాహనదారులు నానా అవస్థలు పడ్డారు.బాపట్ల పురపాలక సంఘంకు ప్రత్యేక అధికారిగా స్థానికంగా ఉంటున్న జిల్లా రెవిన్యూ అధికారి వ్యవహరిస్తున్నప్ప టికీ సరైన నిర్ణయాలు తీసుకుని డంపింగ్ యార్డ్ లో సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి.గత పది రోజులుగా డంపింగ్ యార్డ్ తగలబడుతూ వచ్చే పొగ అంత పరిసర ప్రాంతాల్ని కమ్మేస్తుంది. పురపాలక సంఘం అధికారులు మాత్రం ఏమీ పట్టినట్లు వ్యవహరిస్తూ తాత్కాలికంగా తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వకపోవడంతో ఆ పరిసర ప్రాంతాలలో నివాసాలలో నివాసించే ప్రజలు పొగ కారణంగా అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.19 ఎకరాల విస్తరణలో ఉన్న ఈ డంపింగ్ యార్డ్ లోని చెత్త తగలబడడంతో నిత్యం ఆ రహదారిలో ప్రయాణం చేయాలంటే వాహనదారులు భయందోలనకు గురవుతున్నారు. వివిధ రకాల చెత్తను పట్టణంలో సేకరించి డంపింగ్ యార్డ్ కు సిబ్బంది తరలిస్తారు.తరలించిన చెత్త అంతా ఎండకు ఎండిపోయి అనివార్య కారణాలతో తగలబడుతున్న నేపథ్యంలో పక్కనే కుతవేటు దూరంలో నిర్మాణ పనులు జరుగుతున్న మెడికల్ కళాశాల కార్మికులకు కూడా తీవ్ర సమస్యగా మారింది.

**చెత్త అంత రోడ్డులోనే**

ఓ పక్క పొగతో అల్లాడుతున్న స్థానిక ప్రజలకు మరొక సమస్య తలెత్తుతుంది.డంపింగ్ యార్డ్ వద్ద సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పట్టణంలో సేకరించిన చెత్తను బెతనికాలిని జగనన్న కాలిని ప్రధాన రహదారి వెంబడి వేస్తున్నారు.డంపింగ్ యార్డ్ లోకి వెళ్ళే రోడ్డులో మొదటిగా చెత్తను వేయడంతో నిండిపోయి ట్రాక్టర్లు వెళ్లే దారి లేకపోవడంతో కార్మికులు సేకరించిన చెత్తను రహదారి వెంబడి వేస్తున్నారు.దీనితో ఆ దారిలో వెళ్లే ప్రజలు చెత్త ద్వారా వచ్చే కంపుతో అటువైపు ప్రయాణం చేయాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డు వెంబడి ఉన్న చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని ప్రత్యేక అధికారిని కోరుతున్నారు. ఈ విషయంపై నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా మాకు తెలిసిన వెంటనే ఏఈ, సానిటరీ ఇన్స్పెక్టర్, నేను మా సిబ్బంది, మున్సిపల్ కార్మికులు అందరం కూడా పర్యవేక్షిస్తూ ఫైర్స్ సిబ్బంది ద్వారా మంటలను అదుపులోకి తెచ్చామన్నారు. ఇప్పటివరకు 70- 80% అదుపులోకి తెచ్చాము సాయంత్రం లోపు పూర్తిగా ఆర్పేందుకు చర్యలు తీసుకుంటామని ఎప్పటికప్పుడు ఫైర్ సిబ్బందికి మున్సిపల్ వాటర్ ని సప్లై చేసి మంటలను అదుపు చేస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలో పునరావతం కాకుండా బాగా చలాకీగా ఉండే వ్యక్తులను షిఫ్ట్ పద్ధతిలో కాపలాదారులను నియమిస్తామని తెలియజేశారు.

## సుచరిత హంతకులను కఠినంగా శిక్షించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: చీరాల మండలం ఈపూరుపాలెం పంచాయతీ లోని సీతారం పేటకు చెందిన పముజుల సుచరితపై అత్యాచారం చేసి,అతి కిరాతకంగా హత్య చేసిన నిందితులను అరెస్టుచేసి,ఖఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం భట్టిప్రోలు లోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా గంజాయి,డ్రగ్స్, మద్యం పై నియంత్రణ లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బాలాజీ కోరారు. ప్రభుత్వం స్పందించిన తీరు హర్షనీయమని, ఈపూరుపాలెంలో యువతిపై జరిగిన అత్యాచారం,హత్య సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించిన తీరు హర్షనీయమని బాలాజీ అన్నారు.విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించడంతో పాటు హోంమంత్రి అనితను ఘటన స్థలానికి చేరుకుని 48 గంటలలో నింధితులను గుర్తించి అరెస్ట్ చేయాలని ఆదేశించడం హర్షనీయమన్నారు. భవిష్య త్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని బాలాజీ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎ.పి.చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు,జి.లక్ష్మీ,కె.వీర మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

## కాపు కార్పొరేషన్ చైర్మన్ బలిజలకు ఇవ్వాలి: వేల్పూరి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గత 75 సంవత్సరాలు నుండి అణచివేత కు గురైన రాయలసీమ బలిజ కులస్తులు కు కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస రావు,సిఎం చంద్రబాబు నాయుడు కు వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.శనివారం భట్టిప్రోలు లో విలేకరులతో మాట్లాడుతూ గతంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ గా కాపు కులస్తులు లైన కొత్తపల్లి సుబ్బారాయుడు,జక్కంపూడి రాజ, రామానుజ, అడపా శేషు లకు ఇచ్చి, ఒక్కసారి కూడా బలిజ కులస్తులు కు ఇవ్వలేదని శ్రీనివాస రావు పేర్కొన్నారు.వైసిపి నేత జగన్ రాయలసీమ ప్రాంతంలో ఉన్న 10 జిల్లాల్లో ఒక్క బలిజ కులస్తులకు కూడా కాపు కార్పొరేషన్ లో కనీసం ఒక్క డైరెక్టర్ పదవి కూడా ఇవ్వకుండా,కాపు,బలిజ కులస్తుల మధ్య జగన్ చిచ్చు పెట్టారని కాపు,బలిజ ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాస రావు పేర్కొన్నారు.ఏపీ కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవిని బలిజ కులస్తులు కు ఇచ్చి సమ న్యాయం చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు కు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిలకు వ్రాసిన లేఖల లో శ్రీనివాస రావు కోరారు.1956 నుండి అప్పటి సిఎం నీలం సంజీవరెడ్డి నుండి నిన్నటి వరకు సిఎం గా ఉన్న జగన్ వరకు కుడా అన్నదమ్ములు గా నున్న కాపు,బలిజ కులస్తుల మధ్య 100 సార్లు చిచ్చు పెట్టారని,అయినా కాపు,బలిజ కులస్తులు కలిసి మెలిసి ఉన్నారని,శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## మాజీ సైనికులకు ప్రశంసా పత్రాలు అందించిన తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల జిల్లా పోలీసు అధికారి కోరిక మేరకు విధులు నిర్వహించిన మాజీ సైనికులకు జిల్లాలో ఎన్నికలు విజయవంతంగా జరుగుటకు సహకరించినందుకు గాను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రశంసా పత్రాలు పంపించగా వాటిని జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబ శివరావు, మాజీ సైనికులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, మాజీ సైనికులు సమాజ సేవలో పాల్గొనటానికి ఏమాత్రం వెనుకంజ వేయరు అని తెలియజేశారు. బాపట్ల జిల్లా నుండి మెజారిటీ అసోషియేషన్లు బాపట్ల, రేపల్లె, నిజాంపట్నం, చెరుకుపల్లి, చందోల్, పర్చూరు, వేమూరు అసోసియేషన్ ల నుండి ఎన్నికల విధులు నిర్వహించి మాజీ సైనికుల ఔన్నత్యాన్ని చాటిన మాజీ సైనికులకు, ఆయా అసోసియేషన్ ల అధ్యక్షులకు ఎంపీటీసీ తాండ్ర ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. మాజీ సైనికుల సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలను కూడా పంపించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కి జిల్లాలోని మాజీ సైనికుల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. అంతిమంగా భారతమతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషారెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, కృష్ణా రావు, మర్రి వీరాస్వామి, కే ఆంజ నేయులు, పసుపులేటి ప్రసాద్, రాంప్రసాద్ రెడ్డి, ప్రసాద్, పీటా సారథి, నంగనం నాగరాజు మొదలగు మాజీ సైనికు లు పాల్గొన్నారు.

## ఎనర్జీ మినిస్టర్ ను సన్మానించిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ ని శనివారం యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మంత్రి ఛాంబర్ లో కలసి శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానించిన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ ఆంధ్ర ప్రదేశ్ లోని యానాదుల అభివృద్ధి కోసం గవర్నమెంట్ ద్వారా మా యానాది కులం వారు ఆర్థికంగా ఎదగడానికి, యానాది కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో తమరు కూడా సహాయం చేయాలని కోరడం జరిగింది. అదే విధంగా మా యానాది ప్రజలకు అన్ని పథకాలు వచ్చే విధంగా సహకరించాల ని ఆయన మంత్రి ని కోరగా, అందుకు ఆయన స్పందించి యానాది ప్రజలకు గవర్నమెంట్ ద్వారా అన్ని పథకాలు అమలు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## ఇద్దరు మిత్రుల ఆత్మీయ కలయిక



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, స్నేహితుడు గాదె వెంకటేశ్వరరావు ని కలిసి అభినందనలు తెలి పారు. జనసేన పార్టీ నాయకుడు సిని యర్ హైకోర్టు నాయవాది రామిడి సత్య నారాయణ. జనసేన పార్టీ బాపట్ల యువ నాయకుడు కారుమూరి ఆంజనేష్.






# మంత్రి డాక్టర్ స్వామికి అఖండ స్వాగతం

**చంద్రబాబు రాష్ట్రానికి శ్రీరామరక్ష**
**టిడిపి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం**
**ఇచ్చిన హామీలను నూటి శాతం అమలు చేస్తాం**
**సన్మాన సభలో మంత్రి డాక్టర్ స్వామి**
**కొండేపి ఎప్పటికీ టీడీపీ దే**
**దామచర్ల కుటుంబం ప్రజలకు అండగా ఉంటుంది**
**టిడిపి నాయకులు దామచర్ల సత్య**

టంగుటూరు మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీరామరక్ష అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మండల కేంద్రమైన టంగుటూరులో శనివారం రాత్రి జరిగిన అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేసి ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ప్రజలను పీడించుకొని తిన్నారని తెలిపారు. అందువలననే ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పి వైకాపాన్ని పాతాళంలోకి పారద్రోలి ప్రజలు టిడిపికి బ్రహ్మరథం పట్టారని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరిచి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తారని తెలిపారు. గత ముఖ్యమంత్రి ఎస్సీ పథకాలను రద్దుచేసి ఎస్సీలను ఇంకా పేదరికంలోకి నెట్టి వేశారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ పథకాలను తిరిగి కొనసాగిస్తామని తెలిపారు.

తమ ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం అమలు చేసి ప్రజలు మన్నలు పొందుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ మూకుమ్మడిగా జగన్ ను తరిమి కొట్టి టిడిపికి పట్టం కట్టారు కనుక రాష్ట్రంలోనే ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కొండేపి నియోజకవర్గంలో తనను ఓడించాలని మాజీ మంత్రిని తనపై పోటీ పెట్టినప్పటికీ కొండేపి ప్రజలు మాజీ మంత్రిని ఓడించి తనను గుండెల్లో పెట్టుకొని అత్యధిక మెజార్టీతో తనని గెలిపించారని కొండేపి ప్రజల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనని తెలిపారు. తన గెలుపు కోసము కొండేపి నియోజకవర్గంలో పనిచేసిన ప్రతి నాయకుడికి కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. రాష్ట్రమంత్రివర్గంలో తనకు చోటు కల్పించిన ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. స్థానిక మండల టిడిపి నాయకులు విజయ్ కుమార్, బెల్లం జయంతి బాబు, చదలవాడ చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు తన విజయానికి కష్టపడి కృషి చేశారని తెలిపారు. టంగుటూరులో తనకి ఎంతటి ఘన స్వాగతం పలికి అశేష జన సంద్రం మధ్య ఇంతటి ఘన సన్మానం జరగటం నా జీవితం ధన్యమైంది అని మంత్రి డాక్టర్ స్వామీ తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యనిర్వా కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ తాను మొదటి చెప్పాను మధ్యలో వచ్చిన వైకాపా అభ్యర్థులు మధ్యలోనే పోతారని సురేష్ ఎన్నికల్లో ఓడిపోగానే సింగరాయకొండలో సర్దుకొని వెళ్లిపోయారని తెలిపారు.

సంగమేశ్వర స్వామి ఆశీస్సు లతో మంత్రి డాక్టర్ స్వామి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర సృష్టించారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే స్వామి ఏకైక ఎస్సీ ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు సరైన నిర్ణయం తీసుకొని చంద్రబాబు, లోకేష్ ఇరువురి నాయకులకు దగ్గరగా మలుచుకుని మంత్రిగా డాక్టర్ స్వామి ఎన్నిక కాబడ్డారని తెలిపారు. కొండేపి నియోజకవర్గంలో దామచర్ల కుటుంబం మాటకు విలువిచ్చి స్వామిని గెలిపించారని తెలిపారు. కొండేపి ప్రజలకు దామచర్ల కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని నాయకులు దామచర్ల సత్య తెలిపారు. అనంతరం ఇరువురి నాయకులకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ పరిశీలకులు అడక స్వాములు, మండల టిడిపి అధ్యక్షులు కే విజయకుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, బెజవాడ వెంకటేశ్వర్లు, ధర్నాసి బ్రహ్మానందం, సర్పంచ్ మద్దిరాలు మమత, తోకల భారతి బిజెపి నాయకులు బాలకోటయ్య, జనసేన నాయకులు రాంబాబు పలువురు టిడిపి బిజెపి జనసేన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత మంత్రి డాక్టర్ స్వామికి, నాయకులు సత్యకు మండల టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.






# విద్యుత్ శాఖ అభివృద్ధికి నాంది

**మొదటి పేజీ తరువాయి** విద్యుత్‌ను అందించేందుకు విద్యుత్ సరఫరా డిమాండ్లపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని స్పష్టం చేశారు. దేశంలో విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడని ఆయన తీసుకు వచ్చినన్ని విద్యుత్ సంస్కరణలు మరెవరూ తీసుకురాలేదని అన్నారు. దేశంలోనే ఉత్తమ విద్యుత్ శాఖగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖను తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తానని రవికుమార్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన రీతిలో సేవలు అందించే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖను నిర్వీర్యం చేయడమే గాక 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని ఆరోపించారు. ముఖ్యమంత్రితో చర్చించి అవసరాన్ని బట్టి విద్యుత్తు చార్జీల పెంపుదలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన సభ్యులు, మంత్రులు, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు, బంధుమిత్రులు పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ సచివాలయాలు, వాలంటీర్ల శాఖామంత్రి డాక్టర్ డోల బాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యే ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి, చీరాల శాసన సభ్యులు ఎంఎం కొండయ్య, ప్రకాశం జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ ఒంగోలు డెయిరీ ఛైర్మన్ శ్రీనివాసరావు, పలువురు ఇతర ప్రజాప్రతినిధులు, ఇంధనశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దామచర్ల రాకతో పులకించిన ఒంగోలు

**మొదటి పేజీ తరువాయి** ముందుకు సాగారు. కర్నూల్ ఫ్లై ఓవర్ వద్ద నుండి ర్యాలీగా ఆర్టీసీ బస్టాండ్, అద్దంకి బస్టాండ్, ట్రంక్ రోడ్డు మీదగా కలెక్టర్ సెంటర్ వద్దకు చేరుకొని అక్కడ నుండి మినీ స్టేడియం వద్దకు చేరుకొని ర్యాలీ ముగిసింది. ర్యాలీ ప్రారంభం నుండి ముగిసే వరకు టిడిపి, జనసేన, బిజేపి శ్రేణులు కాన్వాయ్ వెంట నడుస్తూ జై డిజే జైజై డిజే అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో టిడిపి, జనసేన, బిజేపి ముఖ్య నేతలు, టిడిపి, జనసేన కార్పొరేటర్లు, జిల్లా నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, డివిజన్ నాయకులు, తెలుగు మహిళలు, వీర మహిళలు, బిజేపి మహిళలు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి ఎమ్మెల్యే ఏలూరి లేఖ

**మొదటి పేజీ తరువాయి** ఏర్పాటుకు అవసరమైన స్థల సేకరణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఇంకొల్లు, మార్టూరు, పర్చూరులలో ఆటోనగర్ ఏర్పాటుకు అనువైన ప్రాంతాలని పేర్కొన్నారు. అంతేకాక సీఎం చంద్రబాబు ఇంకొల్లు పర్యటనలో నియోజకవర్గం లోని ముస్లిం సోదరుల అభ్యున్నతికి ఇంకొల్లు, మార్టూరు, పర్చూరు మండల కేంద్రాలలో ఆటోనగర్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. దీనిపై వేగవంతంగా చర్యలు చేపట్టి మూడు ప్రాంతాలలో ఆటోనగర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని తాసిల్దార్ కార్యాలయాల మరమ్మత్తులు చేపట్టి ఆధునికరించాలని కోరారు. దశాబ్దాల క్రితం నిర్మించిన కార్యాలయాలు కావడంతో ప్రస్తుతం వర్షాకాలంలో ఉద్యోగులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలైన పర్చూరు మార్టూరు ,యద్దనపూడి ,కారంచేడు,ఇంకొల్లు, చిన్నగంజాం తాసిల్దార్ కార్యాలయాల మరమ్మత్తులు చేపట్టి ఆధునికరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. నియోజకవర్గంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, స్థలం కేటాయించి నూతన భవనాలను నిర్మించాలని ఎమ్మెల్యే ఏలూరి మంత్రిని కోరారు. నియోజకవర్గంలోని మార్టూరు, పర్చూరు ,ఇంకొల్లు సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అద్దె అద్దె భవనాల్లో ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన మంత్రి తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కారం నందుకున్న కుర్రా ప్రసాద్



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, కవి, రచయిత, సాహితీవేత్త కుర్రా ప్రసాద్ బాబును 'తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కారం'తో స్థానిక సీఎం రీడింగ్ రూమ్‌లో శనివారం సాయంత్రం జరిగిన పద్మశ్రీ ఘంటసాల కళాపరిషత్ సంగీత విభావరి కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు ఉప్పుతెర్ల కోటేశ్వరరావు, ఉప్పుతెర్ల లక్ష్మీ తులసిలు ఘనంగా సత్కరించారు. ఈ పురస్కార కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగభైరవకళాపీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడారు. కాపు కళ్యాణ మండపాధ్యక్షులు తోటపల్లి వెంకట రంగారావు, శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, మిడసల మల్లికార్జునరావు, కనమాల రాఘవులలు,రాహుల్ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు కరణం రాఘవరావు, జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు బేతంశెట్టి హరిబాబు అంగలకుర్తి ప్రసాద్, లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, యు.వి.రత్నం, వులిచెర్ల పరంధామ రెడ్డి, అనుమల మహేంద్ర కుమార్, బొమ్మరాజు మారుతీ భాస్కర శర్మ, మారెళ్ళ సుబ్బారావు, కొల్లా మధు, డాక్టర్ మొగిలి దేవ ప్రసాద్ తదితరులు పురస్కారగ్రహీత ప్రసాద్‌ను పుష్పమాలలతో సత్కరించారు.

# డయేరియా నిర్మూలనకై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం



బాపట్ల, మేజర్‌న్యూస్: డయేరియా వ్యాధి వ్యాప్తిని బాపట్ల జిల్లాలో పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. డయేరియా వ్యాధి నిర్మూలనపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగింది. ముందస్తు జాగ్రత్త చర్యలతోనే డయేరియా వ్యాధి వ్యాప్తిని అరికట్టగలమని జిల్లా కలెక్టర్ చెప్పారు. కలుషిత నీరు తాగకుండా ప్రజలకు అవగాహన కల్పించడమే ముఖ్యమన్నారు. ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటిని అధికారులు తప్పనిసరిగా పరీక్షించాలని ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎంపీడీవోలు, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్లు తాగు నీటి నమూనాలను పరీక్షలకు పంపాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయరాదని ఆదేశించారు. జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు నెల చివరి వరకు డయేరియా వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేపట్టాలన్నారు. ఇంటింటా ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఆరోగ్యంపై ఆరోగ్య కార్యకర్తలు ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. గ్రామ సచివాలయాల వారీగా కార్యక్రమాల నిర్వహణపై అధికారులు సూక్ష్మ ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశించారు. చిన్నారులలో డయేరియా మరణాలు పూర్తిగా అరికట్టడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మలేరియా డెంగ్యూ విషజ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గృహాల మధ్య వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. మురికి నీటి కుంటలు, కాల్వ లను శుభ్రపరచాలని ఆదేశించారు. పాఠశాలల్లో క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించాలన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులలో డయేరియా వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. చేతులు పరిశుభ్ర పరుచుకోవడంపై పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారుల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. పరిశుభ్రమైన శుద్ధ జలాలను ప్రజలకు సరఫరా చేయడానికి ఆర్ డబ్ల్యు ఎస్, పంచా యతీ రాజ్ ఇంజినీర్లు సమన్వయంతో పని చేయాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, జడ్పీ డిప్యూటీ సిఈఓ మోహన్ రావు, డిపిఓ రవికుమార్, డిఈఓ నారాయణ, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రెండు ఛాంపియన్‌షిప్‌లు కైవసం చేసికొన్న నగరం కళాశాల విద్యార్థి




నగరం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన నగరం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ద్వితీయ బీసీఏ విద్యనభ్యసిస్తున్న విద్యార్థి నాగిడి గాయత్రి జాతీయ స్థాయిలో విడి విడిగా నిర్వహించిన రెండు ఛాంపియన్‌షిప్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచినందుకు విద్యార్థి గాయత్రిని పలువురు అభినందించారు. ఈ నెల 19-21 తేదీల్లో కర్ణాటకలోని దండేలలో నిర్వహించిన 12వ నేషనల్ వాటర్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానం, నేషనల్ టీం ఛాంపియన్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, కళాశాల పీజీ డైరెక్టర్ డాక్టర్ కేసన సురేంద్రబాబు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, ఫిజికల్ డైరెక్టర్ వి. సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు గాయత్రిని అభినందించారు.

# ఇది కూడా అనుమతి లేని అక్రమ కట్టడమే

- నాలుగు ఎకరాల విస్తరణలో వైసీపీ కార్యాలయం
- నిర్మాణ పనులకు అనుమతులు నిల్
- నోటీసులు ఇవ్వని అధికారులు
- ఉన్నతాధికారులు ఆదేశిస్తే నోటీసులు ఇస్తాం
- మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసిపి కార్యాలయాల నిర్మాణాలకు అనుమతులు లేవంటూ అనేక జిల్లాల కేంద్రంగా అక్కడి మున్సిపల్ అధికారులు నోటీస్ రావడంతో పాటు తాడేపల్లి కేంద్రంగా ఉన్న కేంద్ర పార్టీ కార్యాలయాన్ని సి ఆర్ డి ఏ అధికారులు కూల్చివేశారు. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లా ప్రధాన కేంద్రంలో ఉన్న వైసిపి పార్టీ కార్యాలయం నిర్మాణ పనులకు కూడా ఎటువంటి అనుమతులు లేకపోవడంతో చర్చకు దారితీసింది. అనేక జిల్లాలలో ఉన్న వైసిపి కార్యాలయాలకు అక్కడి అధికారులు నిర్మాణ పనులకు అనుమతులు లేవంటూ, కార్యాలయాలుగా ఉపయోగించవద్దంటూ నోటీసులు ఇస్తున్నారు. బాపట్ల పట్టణంలో నాలుగు ఎకరాల విస్తరణలో ఉన్న వైసిపి జిల్లా పార్టీ కార్యాలయానికి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు ఎటువంటి నోటీసులు జారీ చేయలేదు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఉన్న సమయంలో బాపట్ల వైసిపి జిల్లా పార్టీ కార్యాలయానికి నాలుగు ఎకరాల స్థలాన్ని వైసిపి పార్టీకి సంవత్సరానికి రూ. 1000 అద్దె చెల్లించేలా 33 సంవత్సరాలకు లీజుకు ఇచ్చారు. వైసిపి పార్టీ కార్యాలయానికి రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ,అప్పటి బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, పలువురు ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేసే సమయంలో ఆర్టీసీ అధికారులు వెళ్లి శంకుస్థాపనను ఆపేవేయాలని ఇది ఆర్టీసీకి చెందిన స్థలం అని అడ్డు తగలడంతో కొంత సమస్య ఏర్పడింది. అయితే స్పందించిన జిల్లా యంత్రాంగం ఆర్టీసీ సంస్థకు సంబంధించింది కాదని,రెవిన్యూ కు సంబంధించిన స్థలమని లీజుకు ఇవ్వడం జరిగిందని అప్పటి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మీడియా సమక్షంలో వివరణ ఇచ్చారు. అయితే పెద్ద ఎత్తున ఇటువంటి అనుమతులు లేకుండా పార్టీ కార్యాలయం నిర్మాణ పనులు చేపించినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా వైసిపి కార్యాలయాలకు అక్రమ నిర్మాణాలు అంటూ నోటీసులు ఇస్తున్న నేపథ్యంలో బాపట్లలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన వైసీపీ పార్టీ కార్యాలయానికి అధికారులు నోటీసులు ఇవ్వడానికి వెనకడుగు వేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ను నేటి దినపత్రిక సూర్యా ప్రతినిధి వివరణ కోరగా అనుమతులు లేకుండా నిర్మించిన వైసీపీ పార్టీ కార్యాలయానికి నోటీసులు ఇవ్వాలని తమ ఉన్నత అధికారుల నుంచి ఆదేశాలు వస్తే నోటీసులు ఇస్తామని వివరణ ఇచ్చారు.

# రైతు వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి
- ముప్పలపాడులో ఏరువాక రైతు మహెూత్సవం ప్రారంభం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ళ పాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వీరారెడ్డి అన్నారు. పెద్దముప్పళ్లపాడు గ్రామంలో ఏరువాక పౌర్ణమి రైతు మహెూత్సవ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. తొలుత ట్రాక్టర్‌ను మహిళ రైతు నాయకురాలు పూజించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని కనీస మద్దతు ధరలకు పార్లమెంట్‌లో చట్టం చేయాలని కోరారు. అలానే రైతుకు నెలకు పదివేల రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని, ట్రాక్టర్లకు డీజిల్ 50శాతం రాయితీపై అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎకరాకు సాగు సాయం క్రింద 15 వేల రూపాయలు తెలంగాణ తరహాలో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కనిగిరి నియోజకవర్గ గుజ్జుల బాలిరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.పి.రామారావు, ఏఐటీయూసీ నాయకులు ఖాసింవలి, ఏఐ.ఎస్.ఎఫ్.జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.పవన్ కళ్యాణ్, రైతు సంఘ నాయకులు ఆర్.రామయ్య, నాగేశ్వం౯రావు, రాజ్యం, గుండాబత్తిన రమణయ్య, యువ జన సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టా సుబ్బా రావు, రాచూటి సిద్దయ్య, రాచూటి ధనలక్ష్మి, రాచూటి చిన్న బ్రహ్మయ్య, రాచూటి పెద్ద బ్రహ్మయ్య, రాచోటికి రంగమ్మ, రాచూటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన కోటపాటి జనార్దన్ రావు





పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు శుభాకాంక్షలు తెలిపారు. విజయ వాడలో మంత్రుల కార్యాలయంలో కొల్లు రవీంద్ర, సత్య కుమార్ యాదవ్ లను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి చిత్రపటాన్ని అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుత్తా ప్రభాకర్ నాయుడు, పూతలపట్టు నియోజకవర్గ మండల టిడిపి నాయకులు శేషాద్రి నాయుడు పాల్గొన్నారు.

# సచివాలయానికి తరలి వెళ్లిన అద్దంకి నేతలు

## రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రిగా గొట్టిపాటి బాధ్యతల స్వీకరణ





అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రిగా నియమితులైన గొట్టిపాటి రవికుమార్ శనివారం తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా అద్దంకి నుంచి కూటమి నేతలు భారీస్థాయిలో తరలి వెళ్లారు. కుటుంబసభ్యులు వెంటరాగా విద్యుత్తు శాఖ కీలక దస్త్రాలపై సంతకాలు చేశారు.నియోజకవర్గ తెదేపా నేతలు పలువురు మంత్రి గొట్టిపాటికి అభినందనలు తెలిపారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయంసాధించిన ఆయన చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో తొలిసారిగా విద్యుత్తు శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. పెదనాన్న దివంగత గొట్టిపాటి హనుమంతరావు రాజకీయ వారసునిగా రంగ ప్రవేశం చేసిన రవికుమార్ ఆయన ఆశయసాధనకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ఛాంబర్ లో ఆశీనులైనమంత్రి గొట్టిపాటిని అద్దంకి నియోజకవర్గం నుంచి నాగినేని రామకృష్ణ, పెంట్యాల రామాంజనేయులు, కరి పరమేష్, దామా సురేంద్ర, మానం మురళీమోహన్ దాసు, చాగంటి రాజేంద్ర, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, కాకాని అశోక్, కుందారపు రామారావు, గార్లపాటి శ్రీనివాసరావు, చిన్ని శ్రీనివాసరావు, ధర్మవరపు నాగేశ్వరరావు, సంధిరెడ్డి రమేష్, ఏజండ్ల నాగరాజు, గార్లపాటి శ్రీనివాసరావు, యర్రాకులు రామాంజనేయులు, రామిశెట్టి రవిబాబు, రంగిశెట్టి సాంబశివరావు(లహరి), దొప్పలపూడి దుర్గాప్రసాద్,తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.









## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

**మంత్రి రవికుమార్‌ని కోరిన గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. మంత్రిగా గొట్టిపాటి రవి కుమార్ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో దర్శి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిపాల్గొని రవికుమార్‌కి అభినందనలు తెలిపారు. ఏపీ సచివాలయంలో శనివారం విద్యుత్తు శాఖ మంత్రిగా డాక్టర్ గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో పాటు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, కడియాల రమేష్ తదితరులు పాల్గొని రవికుమార్‌కి శుభాకాంక్షలు శుభాభినందనలు తెలిపారు.

## దళితుల పక్షపాతి చంద్రబాబు

**- బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వెంకట్రావు**

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: షెడ్యూల్ కులాల విద్యార్థుల ఆత్మ గౌరవాన్ని కాపాడిన దళితుల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి దార్ల రామారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం ఒంగోలులోని ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఉన్న పేరును అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి పేరును పునర్ధన చేసిన చంద్రబాబుకి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో ఉన్న పేరును జగనన్న విద్యా దీవెనగా మార్చి ఆ మహానీయుని కించపరిచారన్నారు. దళితుల మేనమామ అని చెప్పుకునే జగన్ తన పరిపాలనలో దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా పేరు మార్చడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల రామారావు, టీఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు మేడం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యతోనే భవితకు బంగారు బాట

**- విద్య కమిటీ ఛైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి**

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యా కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా విద్య కమిటీ ఛైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు మన ఊరికి మంచి పేరు తేవాలని మండలంలో ఫస్ట్ ర్యాంక్ మార్కులు వచ్చే విధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం ఎంపీటీసీ శోభారాణి, దొడ్డిచింతల గ్రామా సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కందుల వెంకటసుబారెడ్డి, వెంకటరామిరెడ్డి, కనకరాజు, జిలాని, మురళి, బాషా, మస్తాన్, ప్రభుదాసు, వెంకటేశ్వర్ల రెడ్డి, నూనె వెంకటనారాయణ, దేవిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, దేవిరెడ్డి సంజీవ్ రెడ్డి, నూనె గురుమహేష్, దేవవరం టీచర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కస్తాల ప్రభుదాసు, వెంకటసుబారెడ్డి, వెంకట్రామిరెడ్డి, జిలాని, కనకరాజు స్కూల్ అభివృధికి తలుపులు కిటికీలు సామాగ్రిని అందజేశారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.



## మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**- డీఎస్పీ బాలసుందరరావు**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జీవనజ్యోతి డిగ్రీ కళాశాలలో శనివారం 'సే నో టు డ్రగ్స్' కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ బాలసుందరరావు, గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లితండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని గుర్తుంచుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని డిఎస్పీ బాలసుందరరావు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. చెడు మార్గాల వైపు విద్యార్థులు వెళ్లకుండా మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.

## 'నేను బడికి పోతా'పై అవగాహన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: బడి బయట పిల్లలు గుర్తించి తిరిగి బడికి చేర్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేను బడికి పోతా అనే కార్యక్రమం శనివారం జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఎంపీడీవో కే.జలజాక్మి ఎంఈఓ బి. నాగేంద్ర వదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత నేను బడికి పోతా కార్యక్రమంపై



ర్యాలీ నిర్వహించారు. అయితే పిల్లలు చదువుకునే వయసులో పలక బలపాలు పుస్తకాలు చేపట్టే సమయంలో పిల్లలను తమ పిల్లల తల్లిదండ్రులు పనికి పంపించడం జరుగుతుందని అందువల్ల పాఠశాలలో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గుతుందన్నారు. ఎంపీడీవో కే.జలాజాస్మి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేను బడికి పోత అనే కార్యక్రమంపై గ్రామాల్లో విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకునే వయసులో పనికి పంపడం మానుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసుతులు ప్రభుత్వం కల్పిస్తుందని ఉచితమైన విద్యతోపాటు ఉచితమైన భోజన సౌకర్యం ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నట్లు మరోసారి గుర్తు చేశారు. పిల్లలను పనికి పంపించకండి బడికి పంపిద్దాం అని నినాదాలు తొలుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసులు, ఎంఐఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో పోలేరమ్మ తిరునాళ్ల

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ప్రతి ఏడాది జూన్ నెలలో ఏరువాక సందర్భంగా తిరునాళ్ల ఉత్సవాలు ఈనెల 21వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి



ఆర్.శివ శంకర్ రావు తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభమైన తిరునాళ్ల ఉత్సవాలు సందర్భంగా మూడు విద్యుత్ ప్రభలు కోలాటాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ పరిధిలో నిర్వహించినట్టు ఈవో తెలిపారు. అయితే ఈ తిరునాళ్ల ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయంలో చేరడంతో అమ్మవారి ఆలయం కనుల పండగ మాదిరిగా నిర్వహిం చారు. అయితే భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మ అంటూ ఆలయం చెట్టు ప్రద క్షిణలు పోలేరమ్మ అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించినట్టు ఆలయ నిర్వాహ కులు తెలిపారు.

# విద్య, క్రమశిక్షణ బాలల అభివృద్ధికి బాట

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో దేశాయిపేట పంచాయతీ, ఆమోదగిరిపట్నంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వ్రాత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, ప్రాథమిక విద్య ప్రతి మనిషికి ఎంతో అవసరం. ఇక్కడ నేర్చుకున్న విద్య, క్రమశిక్షణబాలల బావితరాల అభివృద్ధికి బాట వేస్తున్నదని అన్నారు. అదేవిధంగా అక్షరాలు వ్రాత పుస్తకాలలో వ్రాస్తే చక్కటి వ్రాతతో పాటు మంచి అవగాహన, జ్ఞాపక శక్తి పెంపొందుటకు దోహద పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ, పట్టభద్రుల సంఘం తరపున ఈ ప్రాంత పాఠశాలల విద్యార్థులకు సుమారు ఎనిమిది వేల పుస్తకాలు పంపిణీ చేయడం విశేషించ తగ్గ విషయం అంటూ, మౌలిక వసతులు కల్పనలో ఈ సంఘం ముందుంటుందని అన్నారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు మాట్లాడుతూ, చుట్టుపక్క మాలమూరు ప్రాంతాల పాఠశాలలను కూడా



గుర్తించి వారి చదువు కొరకు ఉచితంగా పుస్తకాలను అందించడం నాకు చాలా సంతోషాన్నిచ్చిందని, వారికి మా పాఠశాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, శరత్ బాబు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు, ఉపాధ్యాయులు మురళీ కృష్ణ, యమున రాజ్యలక్ష్మి తదితర ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అద్దంకిలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాకాని పాలెం సచివాలయం సమీప పొలంలో ఏరువాక కార్యక్రమం చిన్ని మురళీకృష్ణ సౌజన్యంతో జరిగింది. భూమికి, ఎద్దులకు పూజ జరిపి నవధాన్యాలు చల్లారు. 8 జతల ఎద్దులతో అరకలు సాగించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి కొ్రపాటి వెంకటకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన రోటరీ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మనది వ్యవసాయ దేశమని, రైతులేనిదే రాజ్యం లేదని, దేశానికీ రైతే వెన్నెముక అని, అలాంటి రైతు ఏరువాక రోజు భూమికి పూజ చేసి, దుక్కి దున్ని వ్యవసాయం ప్రారంభిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, సెక్రటరీ చప్పిడి వీరయ్య,



ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి, సందిరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, షేక్ మొహమ్మద్ రఫీ,ఊటుకూరు రామకోటేశ్వరావు, ,పసుపులేటి ఆంజనేయులు,మలాది శ్రీనివాసరావు, చుండూరి మురళీ సుధాకరరావు చామర్తి గురుశేఖర్, కూకట్ల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకులు పూజ

అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ క్షేత్రములో కొలువై ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి శని వారం పౌర్ణమి సందర్భంగా లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం, అలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ వినాయక స్వామి వారికి సుబ్రహ్మణ్య స్వామి వారికి జీవధ్వజ, ఉత్సవాహనానికి నారికేళఫల సమర్పణ జరిగింది. తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ అనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు లక్ష తమలపాకుల తో పూజా కార్యక్రమము అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరు వాస్తవ్యులు శ్రీ న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ నిర్వాహకులు పి. శ్రీనివాసరావు దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సుభద్ర నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని రాళ్లపల్లి పాఠశాల నందు చదువుతున్న ముగ్గురు విద్యార్థినులు ఏపీ గురుకుల పాఠశాల ఎంట్రన్స్ పరీక్ష యందు మండలం ఫస్ట్ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాలపోగు అక్షయ, దాసరి ఊహ, వడియాల రమ్య అనే ముగ్గురు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు సహకారంతో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కింద 1000,500,500 రూపాయలు ను నగదు బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పేరెంట్ కమిటీ చైర్మన్ దాసరి బుజ్జి, పేరెంట్ కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సి ఆర్ పి రమేష్, తదితరులు ఉన్నారు.



## శ్రీ కనక నాగవరపు అమ్మను దర్శించుకున్న మద్దులూరు మాలకొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట గ్రామపం చాయతీ రావూరిపేట శివారులో కొలువై ఉన్న శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి 39వ సిడి మహోత్సవం సందర్భంగా గురువారం చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎం మాల కొండయ్య శ్రీ కనక నాగవరపు అమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ ఆశీస్సులు అందుకున్నారు. ఆలయం ప్రాంగణంలో వేప చెట్టు చుట్టూ నూతనంగా నిర్మించిన గ్రానైట్ అరుగు రైలింగ్‌ను ప్రారంభించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం కమిటీసిబ్బంది శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందిళ్ళపల్లి చుట్టుపక్క ప్రాంతాల



ప్రజలు ఇతడికి వచ్చి మొక్కులు తీర్చుకొనుటకు అనుకూలంగా ఉండడానికి రూములు వండుకోవడానికి వంటశాలలు, తినడానికి భోజనశాలలు అనుకూలంగా ఉన్నాయని, రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీరాల వేటపాలెం రామన్నపేట పందిళ్ళపల్లిలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అందరూ పాల్గొన్నారు.

## గునుపూడి భాస్కర్ ని సత్కరించిన వాసవి క్లబ్స్ సభ్యులు

పొదిలి మేజర్ న్యూస్: వాసవి క్లబ్స్ అధ్వర్యంలో టీడీపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజి ఎంపిటిసి గునుపూడి మాధవి దంపతులను శనివారం ఘనంగా వారి నివాసంలో సన్మానించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో ఆర్యవైశ్యులు మరియు ఇతర సామాజిక వర్గాలను ఒకే దారిలో నడిపించి ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి నీ మరియు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన గునుపూడి భాస్కర్ ని సన్మానించారు. వాసవి క్లబ్స్ అందరూ అభినందనలు తెలియచేశారు. ఇంకా మంచి ఉన్నత పదవులు ఆశించాలని ఆకాక్షించారు.గత 50ఏళ్ల క్రితం ఆర్యవైశ్యులు గ్రామ పంచాయితీ సర్పంచ్ గా గెలిచి గుర్తింపు తెచ్చారు.





అదే విధంగా అన్ని సామాజికవర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్న మిమ్మల్ని మున్సిపల్ చైర్మన్ గా చూడాలని వుంది అని ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు.అలాగే అన్ని వర్గాల ప్రజలు నా పట్ల అభిమానంగా వుంటారు.నేను కూడా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అన్ని వర్గాల్లో మంచి పేరు తెచ్చుకున్న . గెలుపు కి సహకరించిన అందరికీ కూడా నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. నా తల్లితండ్రుల ఆదర్శంగా తీసుకొని నీతిగా ఉంటూ ఎన్ని ఆటుపోట్లు సైతం ఎదుర్కొని ఎన్ని ప్రలోభాలు పెట్టిన ,భయపెట్టాలని చూసిన పార్టీలు మారకుండా నా సేవలు పార్టీకి అందిస్తున్నానంటే అది కేవలం నా అభిమానులు ,నా శ్రేయోభిలాషుల నాకు అండగా వున్నారు వాళ్ళకి అండగా వుండాలి అనే సంకల్పం మాత్రమే వారికి ఎల్లపుడూ విధేయుడిగా వుంటానని అందరికీ మరొకసారి ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అని అన్నారు ముందుగా గోశాల గౌరవ అధ్యక్షులు అప్పల సత్యనారాయణ, అధ్యక్షులు అప్పల శంకర్, ట్రెజరీ మోహన్, ప్రధాన కార్యదర్శి జగదీష్ . ఈ కార్యక్రమంలో క్లబ్స్, రీజన్ ,జిల్లా మరియు రాష్ట్ర నాయకులు అయిన సొమిసెట్టి శ్రీదేవి, సోమిషెట్టి చిరంజీవి,మేడా నరసింహారావు,సాధు ప్రవీణ్, రావూరి ప్రసాద్, పమిడిమర్రు కృష్ణ, మునగ సత్యం, పందిటి మురళి, వోగ్గు వెంకటరామయ్య, సాధు చంద్ర శేఖర్,యాదాల సుబ్బారావు,పందిటి వరలక్ష్మి, పులిపాటి స్రవంతి, తాత రాము, రావూరి సుబ్బారాయుడు, సోమిసెట్టి శ్రీను, పేరం లక్ష్మి నారాయణ, సామి రాజా తదితరులు పాల్గొన్నారు.



## నేను బడికి వస్తా .. ప్రారంభం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో నేను బడికి వస్తా కార్యక్రమానికి కందుకూరు ఉప విద్యాశాఖాధికారి ఎం.వి.వి ప్రసాద్ రావు, మండల విద్యాశాఖాధికారి పి.వి.రమణయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఈకార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. కరేడు గ్రామంలో ప్రజలలో చైతన్యం కలిగించి బడికి రాని విద్యార్థులను మరల బడిలో చేర్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలలో అనేక రకాల మౌలిక వసతులు, చదువుకోటానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందుతుందని విద్యా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఓగుబోయిన శ్రీనివాసులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

పొదిలి, మేజర్ న్యూస్ :మారక ద్రవ్యాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సీఐ మల్లికార్జున రావు కోరారు. శనివారం స్థానిక విశ్వనాథపురం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మారకద్రవ్యాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో సిఐ మల్లికార్జునరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్త వయస్సులో మారకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. మార్గదర్వేలపై సరదాగా మొదలుపెట్టి జీవితం నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. గంజాయి డ్రగ్స్ సమాచారం ఏదైనా తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్లు 14500, ప్రకాశం పోలీస్ 9121102266 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి కోటయ్య, ప్రిన్సిపల్ తారావాని, షాకినబ్ బి అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాధవరంలో పారిశుద్ధ్య పనులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: రానున్నది వర్షాకాలం సైడ్ డ్రైన్స్ తీయకపోతే వర్షపు నీరు రోడ్ మీదకు వచ్చి కొన్ని రోజుల అలానే ఉండి ప్రజలకు విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని మాధవరం గ్రామంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు సైడ్ కాల్వలు ఉన్న చెత్త చెదారం పూడిక తీత పనులు చేపట్టారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు.

## నీళ్ల బుగ్గజలం ట్యాంక్ పరిశీలన: కమిషనర్



పొదిలి మేజర్ న్యూస్: రాబోయే వర్షాకాలం సందర్భంగా శనివారం పరిశీలించి ఏదైనా సమస్య ఉంటే మరమ్మతులు చేయించాలని సిబ్బందిని ఆదేశించిన నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి.పొదిలి నగర పంచాయతీలోని ప్రజలు తాగునీటికి ఎటువంటి ఇబ్బంది పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకోన్న కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి.పట్టణంలో తాగునీటి సమస్య ఏదైనా ఉంటే వెంటనే తనకు తెలియజేయాలి తెలిపిన కమిషనర్ చంద్రశేఖర్ ఆయనతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న నగర పంచాయతీ సిబ్బంది.

## వ్యక్తిపై దాడి, కేసు నమోదు

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన గజ్జల కోటిరెడ్డి అను వ్యక్తిపై గ్రామానికి చెందిన కొందరు దాడిచేసిన తీవ్రంగా గాయపరచిన సంఘటనలో భాదితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు యస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. వివరాలకు ముండ్లపాడు గ్రామానికి చెందిన గజ్జలకోటిరెడ్డి శుక్రవారం రాత్రి గ్రామంలోని వాటర్ ప్లాంట్ దగ్గరకు వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుండగా బజారులో కుక్కలు వెంటబడి అరుస్తుండగా కోటిరెడ్డి రాయిని కుక్కలపై విసరగా అక్కడే ఉన్న కోటిరెడ్డికి ప్రత్యర్థులుగా ఉన్న గుడిపాటి రామయ్య, గుడిపాటి లక్ష్మమ్మ, గుడిపాటి గోవిందమ్మ,గుడిపాటి లక్ష్మయ్య, ఆసం సుజాత అను వారు అయిదుగురు కలిసి గజ్జల కోటిరెడ్డి మీదికొచ్చి గొడవపడి కర్రలతో దాడిచేసి తీవ్రంగా గాయపరచగా చికిత్స నిమిత్తం పామూరు ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో చేరగా తీవ్రంగా గాయపడిన గజ్జల కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు వాంగ్మూలం తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు యస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.

## 24న కలెక్టర్ కార్యాలయంలో 'మీకోసం'

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 24వ తేది సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మీకోసం కార్యక్రమం నిర్వహించబడునని జిల్లా సమాచార అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం నందు స్పందనహాలలో ప్రజలకు సంభందించిన సమస్యలకు ఫిర్యాదులు స్వీకరించబడునని జిల్లా అధికారులు అందరూ హాజరవుతారాని ప్రజలు సోమవారం జరుగు మీకోసం కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# యువతి హత్య కేసులో నిందితుల అరెస్టు

### -48 గంటలలోపే కేసును చేధించిన పోలీసులు



చీరాల రూరల్, మేజర్ న్యూస్: బహిర్భూమికి వెళ్ళిన యువతిని అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన నిందితులను గ్రామీణ సీఐ సత్యనారాయణ బృందం అరెస్టు చేసింది. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం రాత్రి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి, నింధితులను వివరాలను వెల్లడించారు. ఈపూరుపాలెం సీతారాంపేటకు చెందిన యువతి పౌజుల సుచరిత(21) ఇంటర్ వరకు చదివి, కుట్టు మిషన్ నేర్చుకుని మిషన్ కుట్టుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. ఈ నెల 21వ తేది శుక్రవారం ఉదయం 5.45 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్ళి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టగా రైల్వే ట్రాక్ పక్కన చెట్ల పొదల్లో యువతి మృత దేహం గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి చేరుకుని ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ బేతపూడి ప్రసాద్, గ్రామీణ సీఐ సత్యనారాయణలు సంఘటనా స్థలానికి చేరుకుని మృతురాలి తల్లి పంజుల కామాక్షి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విషయం తెలుసుకుని గంటల వ్యవధి లోనే హోం మినిస్టర్ వంగలపూడి అనితను సంఘటనా స్థలానికి పంపించి, దర్యాప్తు వేగవంతం జరిగే విధంగా డీజీపీ ద్వారా సహాయక చర్యలు అందజేయడంతో నింధితులను అరెస్టు చేయగలిగారు. దర్యాప్తులో భాగంగా నింధితులు ఈపూరుపాలెం చుక్కయ్యపేటకు చెందిన దేవరకొండ విజయ్, పోతురాజుపేటకు చెందిన కారంకి మహేష్, ఆశ్రయం కల్పించిన చుక్కయ్యపాలెంకు చెందిన దేవరకొండ శ్రీకాంత్‌ను శనివారం సాయంత్రం 7గంటలకు స్థానిక హాయ్ రెస్టారెంట్ దాటిన తరువాత వాడరేవు రోడ్డులో సుమారు 50 కిలో మీటర్ల దూరంలో గ్రామీణ సీఐ సత్యనారాయణ బృందం అరెస్టు చేసింది. అరెస్టు చేసిన నింధితులను పోలీసులు విచారించగా మత్తుకు బానిసైన నింధితులు ఈ నెల 21వ తేది ఉదయం రైల్వే ట్రాక్ సమీపంలోకి బహర్భూకి వచ్చిన యువతిని ఇద్దరు నింధితులు బలవంతంగా చెట్ల పొదల్లోకి తీసుకెళ్ళి నోరు మూసి, ఒకరి తరువాత ఒకరు అత్యాచారం చేశారు. అనంతరం ముఖంపై దాడి చేసి, నోరు మూసి హత్య చేసి, పరారయ్యారు. యువతిని అత్యాచారం చేసి హత్య చేసిన ఏ-1 ముద్దాయి దేవరకొండ విజయ్‌పై రూరల్ పోలీస్ స్టేషన్‌లో 2 కేసులు, నింధితులకు ఆశ్రయం కల్పించిన ఏ-3 ముద్దాయి దేవరకొండ శ్రీకాంత్‌పై రూరల్ పోలీస్ స్టేషన్‌లో 3 కేసులు నమోదు అయినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ విలేకర్లకు వెల్లడించారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అఢిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర ఆధ్వర్యంలో చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్, బాపట్ల డీఎస్పీ సిమెచ్ మురళి కృష్ణల పర్యవేక్షణలో కేసును వేగవంతంగా దర్యాప్తు చేసి 48గంటల లోపే నింధితులను అరెస్టు చేసిన రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, దర్యాప్తుకు సహకరించిన పోలీస్ అధికారులు హరి, సోమశేఖర్, రమణయ్య, హజరత్, ఎం సుబ్బారావు, వీరేంధ్ర, సిహెచ్ కిషోర్, ఎం శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఎ రామకృష్ణా రెడ్డి, ఎన్ సత్యనారాయణ, కె నరసింహారావు, కృష్ణయ్య, ఈపూరుపాలెం ఎసై, వేట పాలెం ఎస్సై, రూరల్ సర్కిల్ సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

## సరదా కోసమని వచ్చి మృత్యువాత

### -విద్యార్థుల మృతదేహాలను కరణం బలరాం పరిశీలన



చీరాల రూరల్, మేజర్ న్యూస్: సరదాగా గడిపేందుకు సముద్ర తీరానికి వచ్చి విద్యార్థులు మృత్యువాత పడ్డారు. ఈ దుర్ఘటన శనివారం మండలంలోని రామాపురం సముద్ర తీరం వద్ద చోటుచేసుకుంది. తెలిసిన వివరాల మేరకు ఏలూరి నుంచి 11 మంది డిగ్రీ చదివే విద్యార్థులు సరదాగా గడిపేందుకు రామాపురం బీచ్‌కు వచ్చారు. సముద్ర స్నానం చేస్తుండగా అలల తాకిడికి నలుగురు విద్యార్థులు గల్లంతై మృత్యు వాత పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నలుగురి విద్యార్థుల మృత దేహాలను చీరాల ఏరియా హాస్పటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మాజి శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి శవ పరీక్ష గదిలో ఉన్న విద్యార్థుల మృత దేహాలను పరిశీలించి, శవ పరీక్ష త్వరగా చేసి, మృత దేహాలను వారి కుటుంబ సభ్యులకు అందజేయాలని ఆదేశించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థుల మృత దేహాలను పరిశీలించిన వారిలో ఆసాది అంకాలరెడ్డి, బొడ్డు సుబ్బారావు, గవిని శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, బిట్ర శ్రీనివాసరావు, దామర్ల శ్రీకృష్ణ, మాచర్ల ఆంజనేయులు, కొమ్ముబోయిన గవాస్కర్, మేరవ రమణయ్య, షేక్ మస్తాన్, గుద్దంటి సుధాకర్, దేవరపల్లి నరేష్, పొట్టేటి సుబ్బయ్య, అందే సాంబయ్య, వీర లంకయ్య , కాటూరి జయరాం, షేక్ సుభాని, సయ్యద్ నాగూర్, రామనాధం. కేశవ, పృధ్వి ధనుంజయ్, గుంటూరు సుబ్బారావు, బక్కా అద్దంకిరెడ్డి, ఒక్క శ్రీనివాసరెడ్డి, బక్కా బాబురెడ్డి, బుర్ల సాంబశివరావు, దేవరపల్లి అబ్రహాం, ఎరిపిల్లి రమణ, మచ్చ సువార్త, చాపల గాలి, గవిని ప్రసాద్, పర్వతనేని శ్రీనివాసరావు, బండారు జ్వాలా నర సింహారావు, అందే సాంబయ్య, కావూరి రమణారెడ్డి, బోయిన కృష్ణ, కోటి రవి, తేళ్ళ రాంబాబు, చిన్ని లీలాధర్, బుర్ల సురేష్, దివి జయరాం, మండ గిరీష్ తదితర నాయకులున్నారు.

## మత్తు పదార్ధాలను పూర్తిగా నిషేదించాలి

చీరాల, మేజర్ న్యూస్: యువత మత్తు పధార్ధాలకు బానిసై అత్యాచారాలు మరియు హత్యలు చేస్తున్నారని అటువంటి ప్రమాధకరమైన మత్తు పధార్ధాలను ప్రభుత్వం పూర్తి గా నిషేధించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యురాలు డి రమాదేవి డిమాండ్ చేశారు. ఈపూరుపాలెం సీతారాంపేటకు చెందిన యువతి శుక్రవారం అత్యాచారానికి గురై హత్య గావించబడిన విషయం తెలుసుకున్న సీపీఎం నాయకులు శనివారం యువతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా డి రమాదేవి, జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్యలు మాట్లాడుతూ ముద్దాయిలను వెంటనే అరెస్టు చేసి, నింధితులను కఠినంగా శిక్షించాలని, గంజాయి వంటి మత్తు పధార్ధాలను నిషేధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ బాబురావు, పి కొండయ్య, ఐద్వా మహిళా సంఘు నాయకులు టి సుభాషిణి పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ,యాంటీ కరప్షన్ సంఘం ఛైర్మన్ గా జి.కిషోర్ కుమార్



పొదిలి మేజర్ న్యూస్ : హ్యూమన్ రైట్స్ , యాంటీ కరప్షన్ అసోసియేషన్ మార్కాపురం నియోజకవర్గం ఛైర్మన్ గా శనివారం గౌడిపేరు కిషోర్ కుమార్ ని నియమించారు. ఈ సందర్భంగా జాతీయ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుచైర్మన్ గుండారెడ్డి మల్లికార్జునరెడ్డి ద్వారా నియామక గుర్తింపు కార్డు పొందారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యలు గురించి, మానవ హక్కులు గురించి బాధితుల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. ఇంకా పొదిలి నుండి కొత్తగా ముగ్గురు సభ్యులు నేలపాటి బాలు, మంగళ నవీన్ కుమార్,ఎర్రంపల్లి కిరణ్మయి అసోసియేషన్ లో చేరారని తెలిపారు. ఇంకా ఆసక్తి ఉన్నవారు చేరి,ఒక టీమ్ గా ఏర్పడాలని ఆకాంక్షించారు.

## యువతి కుటుంబానికి కరణం పరామర్శ



చీరాల, మేజర్ న్యూస్: మాజి శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి శుక్రవారం హత్య గావించబడిన యువతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని ఈపూరు పాలెం గ్రామంలో సీతారాంపేటకు చెందిన యువతి పౌజుల సుచరిత(21) అత్యాచారానికి గురై హత్య గావించబడిన విషయం తెలుసుకున్న కరణం బలరాం శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, థన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించి, అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసాది అంకాలరెడ్డి, బొడ్డు సుబ్బారావు, గవిని శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, బిట్ర శ్రీనివాసరావు, దామర్ల శ్రీకృష్ణ, మాచర్ల ఆంజనేయులు, కొమ్ముబోయిన గవాస్కర్, మేరవ రమణయ్య, షేక్ మస్తాన్, గుద్దంటి సుధాకర్, దేవరపల్లి నరేష్, పొట్టేటి సుబ్బయ్య, అందే సాంబయ్య, వీర లంకయ్య , కాటూరి జయరాం, షేక్ సుభాని, సయ్యద్ నాగూర్, రామనాధం. కేశవ, పృధ్వి ధనుంజయ్, గుంటూరు సుబ్బారావు, బక్కా అద్దంకిరెడ్డి, ఒక్క శ్రీనివాసరెడ్డి, బక్కా బాబురెడ్డి, బుర్ల సాంబశివరావు, దేవరపల్లి అబ్రహాం, ఎరిపిల్లి రమణ, మచ్చ సువార్త, చాపల గాలి, గవిని ప్రసాద్, పర్వతనేని శ్రీనివాసరావు, బండారు జ్వాలా నర సింహారావు, అందే సాంబయ్య, కావూరి రమణారెడ్డి, బోయిన కృష్ణ, కోటి రవి, తేళ్ళ రాంబాబు, చిన్ని లీలాధర్, బుర్ల సురేష్, దివి జయరాం, మండ గిరీష్ తదితులున్నారు

## సుచరిత కుటుంబాన్ని ఆదుకోవాలి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: అత్యాచారానికి గురై హత్య గావించబడిన సుచరిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అఖిత భారత ప్రజాతంత్ర మహిళా సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కన్వీనర్ సుభాషిణి మాట్లాడుతూ మత్తు పధార్ధాలకు బానిసైన యువకులు అత్యాచారాలు, హత్యలు, దోపీడీలకు పాల్పడుతున్నారని, సంఘ విద్రోహ శక్తులకు యువతను మార్చుతున్న గంజాయి మరియు మత్తు పధార్ధాలను తక్షణమే నిషేధించాలని నినాదాలు చేశారు. నింధితులను వెంటనే అరెస్టు చేసి, ఇటువంటి సంఘటను పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, జనార్ధన్, లక్ష్మి, భగవాన్‌దాస్, వెంకటేష్‌ప్రసాద్, రాంబాబు తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సంఘ సేవకుడు అన్నంరాజు మృతి



చీరాల, మేజర్ న్యూస్: గొప్ప పేరుపొందిన సంఘ సేవకుడు అన్నంరాజు సుబ్బారావు (64) శనివారం ఆయన స్వగృహంలో మరణించారు. అన్నంరాజు సుబ్బారావు రోటరీ క్లబ్, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్, రెడ్ క్రాస్, బ్రాహ్మణ సంక్షేమ సంఘం, తెలుగు భాషా సమాఖ్య తదితర స్వచ్ఛంధ సంస్థల్లో ఎన్నో పదవులు చేపట్టి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. రక్తదాన శిభిరాల నిర్వాహణతో పాటు స్వయంగా 60 సార్లకు పైగా రక్తదానం చేసి, ప్రాణదాత అయ్యాడు. నలభై సంవత్సరాలుగా వివిధ స్వాతంత్ర్య ఉద్యమకారుల, తెలుగు కవుల జయంతులను నిర్వహించిన ఘనతను అన్నంరాజు పొందారు. ఆయన మరణం పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు.

## జిల్లా గొర్రెలు పెంపకం దారుల సహకార యూనియన్ ఛైర్మన్ పదవికి బొట్ల రామారావు రాజీనామ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా గొర్రెలు పెంపకం దారుల సహకార యూనియన్ ఛైర్మన్ పదవికి బొట్లా రామారావు రాజీనామ చేశారు. శనివారం ఒంగోలులోని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీ రాణికి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. ప్రకాశం జిల్లా గొర్రెలు పెంపకం దారుల సహకార యూనియన్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో 450 ప్రాథమిక సహకార సంఘాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. 33 వేల మంది సభ్యులు ఉన్నారు. గతంలో ఈ యూనియన్ అధ్యక్షులుగా మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ కాటం అరుణమ్మ పని చేశారు.

## ప్రకాశం "బాబాకు" వెండి కిరీటం బహుకరణ



కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో నెలకొని ఉన్న జ్ఞాన సాయి బాబా దేవాలయంలోని బాబా విగ్రహానికి ఒక ఉద్యోగి వెండి కిరీటం చేయించి భక్తిని చాటుకున్నారు. కాలేజీ స్థాపన నుండి 20 ఏళ్లకు పైగా గర్ల్స్ హాస్టల్ పర్యవేక్షకురాలుగా ఉన్న నరసమ్మ వెండి కిరీటం బహుకరించి తన భక్తిని చాటుకున్నారు. ఆమె వికలాంగురాలిగా ఉన్నా, జీతంలో బాబాకు కిరీటం చేయించాలని తలచి నెల నెలా కొంత పొదుపు చేసి తన కోర్కెను నెరవేర్చుకోవడం హర్షనీయ మని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వామికి వెండి కిరీటం చేయించడం తన శక్తి మించిన దయినా, బాబా పట్ల ఉన్న అచంచల భక్తి విశ్వాసం తన సంకల్పాన్ని నెరవేర్చిందని నరసమ్మ సంతోషాన్ని వ్యక్తం చేశారు.







## మంత్రులకు, ఎమ్మెల్యేలకు గౌతం నాగిరెడ్డి శుభాకాంక్షలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ శాసనసభ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా పలువురు మంత్రులను, ఎమ్మెల్యేలను కందుల ఓబుల్‌రెడ్డి మల్టీస్పెషాలిటీ వైద్యశాల చైర్మన్ డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసనసభసభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని పలువురు మంత్రులను, ఎమ్మెల్యేలను కలుసుకుని శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం కరచాలనం చేసి పాత స్నేహితాన్ని, కుటుంబ సాన్నిహిత్యాన్ని, రాజకీయ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మంత్రులు అనగాని సత్య ప్రసాద్, సత్య కుమార్ యాదవ్, గొట్టిపాటి రవి, బీసీ జనార్ధన్‌రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, పుత్త కృష్ణ చైతన్య, పుట్ట సుధాకర్ యాదవ్, దామచర్ల జనార్ధన్, వరదరాజులు రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, రెడ్డప్ప గారి మాధవిరెడ్డి, చిదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, కొణతాల రామకృష్ణ, ఇతర సభ్యులను కలిసి శుభాభినందనలు తెలియజేశారు.









## డిగ్రీ ఫలితాల్లో శ్రీ హర్షిణి విద్యార్థుల విజయభేరి



**ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు యాజమాన్యం అభినందనలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏప్రిల్ నెలలో జరిగిన డిగ్రీ మూడవ సంవత్సరం పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో ఒంగోలు శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారు. బికాం విభాగంలో కలువ శైలజ 622/700 మార్పులతో మొదటి స్థానాన్ని, పరుచూరి భార్గవి ప్రియా 615/700 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, కంభంపాటి స్వాతి 613/700 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బిసిఏ విభాగంలో చిట్టూరి రత్న మేఘన 842/900 మొదటి స్థానాన్ని, రాయసం నిరుపమా సంజన 840/900 మార్పులతో ద్వితీయ స్థానాన్ని, బత్తుల ఎస్తేరు రాణి, యానం దివ్య 827/900 మార్కులతో మూడవ స్థానాన్ని సాధించారు. బిఏ విభాగంలో వెలమ కన్ని వెంకట సాయి సత్య లత 514/ 600 మార్కులతో మొదటి స్థానాన్ని, మారం శిరీష 497/600 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, పల్లవి వెంకట అమృత 492/600 మార్కులతో మూడవ స్థానాన్ని సాధించారు.

ఈ సందర్భాన్ని పురస్కరిం చుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్ర మంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులు శ్రీహర్షిణి విద్యార్థులు కావటం చాలా ఆనందకరము, అదేవిధంగా కేవలం డిగ్రీ విద్యనే కాకుండా డిగ్రీతో పాటు విద్యార్థినీ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీహర్షిణి అని తెలియజేశారు. ఈ విజయాన్ని కారణమైన ఉపాధ్యాయ మిత్రులందరికీ అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## 'నేను బడికి పోతా'పై అవగాహన ర్యాలీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా శనివారం దోర్నాల కాంప్లెక్స్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ఎంపీడీఓ ఎం.నాసర్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారులు బి.మస్తాన్ నాయక్, ఎం.కొండలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నారాయణ రెడ్డి పాల్గొని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మస్తాన్ నాయక్ ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం 7రోజుల పాటు నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా బడి మానేసిన విద్యార్థులను గుర్తించి వారిని తిరిగి బడికి వొచ్చి విదంగా చేయటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉదేశ్యం అని తెలిపారు. ఈ సర్వే సచివాలయం సిబ్బంది, సిఆర్ఎంటి, వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొని ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని తెలిపారు.




## రోడ్డు భద్రత నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

**ఒంగోలులో స్కూల్, కళాశాలల బస్సులను రవాణా శాఖ ముమ్మర తనిఖీలు**

**సరైన పత్రాలు లేని బస్సులపై కేసులు, జరిమాన విధింపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఉప రవాణా కమీషనర్ అర్. సుశీల ఉత్తర్వులు మేరకు శనివారం ఒంగోలులో కళాశాలు, స్కూల్ బస్‌లను తనిఖీ చేశారు. ఉదయం నగరంలోని ముంగమూరు జంక్షన్, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో స్కూల్,కాలేజీ బస్సులకు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో దాదాపుగా 74 స్కూల్స్, కాలేజీ బస్సులను వాహన తనిఖీలు చేశారు. సరైన రికార్డులు లేకుండా తిరుగుచున్న 12 స్కూల్, కాలేజీ బస్సుల మీద కేసులు నమోదు చేశారు. దాదాపుగా 1,03,600 జరిమానాను విధించారు. ఈ తనిఖీల్లో మార్కాపురం ప్రాంతీయ రవాణా శాఖాధికారి అమర్ నాయక్, ఏ.మాధవరావు, మోటార్‌వాహన తనిఖీ అధికారి మార్కాపూర్, మోటార్ వాహన తనిఖీ అధికారులు ఏ. కిరణ్‌ప్రభాకర్, కే.రామచంద్రరావు, యల్. సురేంద్ర ప్రసాద్, రవి నాయక్, కె. జయ ప్రకాష్, సహాయ తనిఖీ అధికారులు, హెూమ్ గార్డ్స్ పాల్గొన్నారు.



## ప్రయాణంలో ప్రాణాలు వీడిన జార్ఖండ్ యువకుడు



బాపట్ల, మేజర్‌న్యూస్: రైలు ప్రయాణంలో అస్వస్థకు గురై ఓ యువకుడు మరణించాడు. జార్ఖండ్ రాష్ట్రం గిరిడి గ్రామానికి చెందిన సైమన్ చెన్నైలో పనులు చేస్తూ ఉంటాడు. శుక్రవారం స్వగ్రామానికి వెళ్లేందుకు స్నేహితుడుతో కలిసి బొకోరో ఎక్స్ప్రెస్ లో బయలుదేరాడు. ఈ నేపథ్యంలో రైలు ఒంగోలు స్టేషన్ కి వచ్చే సమయానికి అస్వస్థకు గురై మృతి చెందాడు. శనివారం ఉదయం సైమన్ మృతదేహాన్ని బాపట్ల రైల్వే స్టేషన్ లో దింపి బాపట్ల ఏరియా వైద్యశా లకు తరలించి పోస్టుమార్టం రూమ్ లో భద్రపరిచారు. రైల్వే ఎస్సై సరస్వతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. స్నేహితుడు బాబుల్ వద్దా వివరాలు సేకరి ంచి వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు రైల్వే పోలీస్.

## హనుమాన్ శోభాయాత్రలో మండల నాయకులు



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ , బిజెపి, భజరంగదళ్ ఆధ్వర్యంలో శనివారం పామూరు పట్టణంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, మండలానికి చెందిన పలువురు బిజెపి, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పామూరు మదన వేణుగోపాలస్వామి దేవస్థానం నందు ప్రత్యేకంగా ట్రాక్టర్ మీద అలంకరించిన హనుమాన్ విగ్రహానికి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్యతో ఇండ్ల వెంకటసత్యం, యాసం వెంకటేశ్వర్లు పలువురు బిజెపి కూటమి నాయకులు పూజలు చేసి అనంతరం కోలాహలంగా పట్టణ పురవీధుల్లో జరిగిన శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఒంగోలు ఆర్.డి.ఓ సుబ్బారెడ్డి అన్నారు. పసుపుగల్లు వద్ద అనాదికారకం ఇసుక ను గతంలో నిల్వ చేశారు. ఆ నిల్వను గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన నయీమ్ అహమ్మద్ సీజ్ చేశారు. ఆ నిల్వలను శనివారం పరిశీలించారు. దీనిపై నివేదిక తయారు చేసి ఉన్నత అధికారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మైనింగ్ ఎ.డి.ఎ వీరేష్, ఆర్ఐ మురళీ కృష్ణ, దర్శి సెబ్ సిఐ సుందర రామయ్య, తహసీల్దార్ మధు బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఆటో - ఒకరికి గాయాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గుంటి గంగమ్మ దేవస్థానం సమీపంలో ముందుగా వెళుతున్న ఆర్టీసీ బస్సును టాటా ఏసి ట్రాలీ ఆటో వెనుక నుంచి ఢీకొన్న సంఘటనలో ఆటో డ్రైవర్ లక్ష్మణ్ (40) గాయపడ్డాడు. ఆటోలో ఇరుక్కున్న డ్రైవర్ను స్థానికులు. బయటికి తీసి 108 సమాచారం ఇవ్వగా 108 దర్శి సిబ్బంది పైలట్ చెన్నారావు, ఇ.ఎం.టి గౌష్ బాషా సంఘటనా స్థలానికి చేరుకొన్ని క్షతగాత్రుడిని చీమమర్తి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పూర్తి సమాచారం తెలియాల్సి వుంది.

# 'నేను బడికి పోతా' ర్యాలీలో విద్యార్థులు



కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా పిల్లలు బడికి పెద్దలు పనికి అంటూ విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి కొమరోలు పురవీధుల గుండా స్థానిక ఎంపీడీవో నరసింహారావు, ఎంఈఓ వెంకటరత్నంల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆంజనేయ దేవాలయ కూడ లిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ఎంఈఓ వెంకటరత్నం కార్యక్రమం విధి విధానాలను తెలియజేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ నేను బడికి పోతా కార్యక్రమం ఉద్దేశించి 100శాతం విద్యార్థుల హాజరు పాఠశాలలో ఉండేలా చూసుకుంటూ, బడి బయట ఉన్న డ్రాప్ అవుట్సును తల్లిదండ్రులకు విద్యార్థులకు నచ్చచెప్పి విద్య పట్ల అవగాహన, ప్రభుత్వ పథకాలను తెలియజేయుట, ప్రతి గ్రామంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. కార్యక్ర మంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు అశ్విని కుమార్, స్థానిక ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి అధికారిని ప్రశ్నించిన ఉపాధి కూలీలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణంశెట్టిపల్లి గ్రామం నందున గ్రామీణ ఉపాధి పని అధికారులు ప్రకటించిన మేరకు కూలీల కన్నా అతి తక్కువగా కూలిని తగ్గించి వ్యయం వేస్తున్నాడని ఆందోళనతో ఫీల్డ్ ఆఫీసర్ మీద తమ బాధని వ్యక్తపరుస్తున్న ప్రజలు గవర్నమెంట్ ప్రకటించిన ధర రోజుకి 273 ఇప్పుడు ఫీల్డ్ ఆఫీసర్ ప్రజలకు ఇస్తున్న రోజు ధర 96 రూపాయలు వేస్తున్నాడని రెక్కలు ముక్కలు చేసుకుని పని చేస్తే తమ బైకులకు పెట్రోల్ ఛార్జ్ కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంకి సంబంధించిన అధికా రులు ఇప్పటికైనా స్పందించి కూలీలకు తగిన న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# తూనుగుంట్లకు అభినందనల వెల్లువ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబాను,రాష్ట్ర యానాది సంఘం కన్వీనర్ పూరేటి మాణిక్యారావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాణిక్యరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన అక్రమాలను,గ్రామంలో కుంటుబడిన అభివృద్ధి పనులను పోరుబాట కార్యక్రమాలు అనేకం నిర్వహించి గ్రామంలోని పలు ప్రాంతాల ప్రజలను ఆలోచింప జెసి, పలువురుని చైతన్య పరచడంలో సాయిబాబా కృషి ఎనలేనిదన్నారు.ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భట్టిప్రోలు గ్రామంలో సుమారు మూడువేల వరకు మాజీ మంత్రి,ప్రస్తుత శాసనసభ్యులు నక్కా ఆనందబాబు కు,ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ కు మెజార్టీ ఓట్లు వచ్చే విధంగా కృషి చేయడం అభినందనీయం అన్నారు.గతంలో బాదుడే బాదుడు కార్యక్రమాలు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం, చంద్రబాబు నాయుడు రూపొందించిన బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ మరియు సూపర్ సిక్స్ పథకాల వివరాలను గ్రామంలోని ప్రతి ఇంటికి చేరేలా కృషిచేసిన సాయిబాబా మరియు పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా మాణిక్యరావు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.తొలుత సాయిబాబాను శాలువాతో సత్కరించి,బొకేలు అందించారు.ఈ కార్యక్రమంలోగండికోట రామకృష్ణ, ముద్రబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని గౌరవంగా పదవి విరమణపొందడం గొప్ప అదృష్టం అని మండల కేంద్రమైన తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ పేర్కొన్నారు. పాఠశాల చెందిన ఉపాధ్యాయుడు నేతాజీ రెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు పెద్ద ఎత్తున నిర్వహించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని తెలియజేశారు. 35 సంవత్సరాలలో ఎంతో మంది విద్యార్థులను పౌరులుగా, ఎన్నో అత్యున్నత శిఖరాలకు చేరవేసిన నేతాజీ రెడ్డి కి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నేతాజీ రెడ్డి దంపతులను కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు శాలువాలు కప్పి, మొమెం టోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హిందూ పాఠశాలలో వాసవి క్లబ్ డ్వాన్ టు డస్క్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు గ్రామంలో రైల్వే గేట్ వద్ద గల ప్రభుత్వ హిందూ పాఠశాలలో తర్లుపాడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డ్వాన్ టు డస్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెసిజియఫ్ కె.వెంకట సురేష్ బాబు విచ్చేసి వీరి చేతుల మీదుగా కూరగాయల బండి, చిరు వ్యాపారులకు గొడు గులు పంపిణీ చేశారు. వాసవి సముదాయ సత్రం సభ్యులు పోలేపల్లి జనార్దన్ చేతులు మీదుగా విద్యార్థులకు బుక్స్, పెన్నులు, బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తర్లుపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రమేష్, ఏపీజిపి మేనేజర్ రామకృష్ణ, ఏపీయమ్ పిచ్చయ్యను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా నాయకులు కొప్పరపు రత్తమ్మ, తర్లుపాడు వాసవి క్లబ్ అధ్యక్షులు కృష్ణకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లూరయ్య, ఉపాధ్యాయులు నజీర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంకాలమ్మ తల్లికి పొంగళ్ళు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ల గ్రామంలోని అంకాలమ్మ తల్లికి భక్తులు పొంగళ్లు సమర్పించుకున్నారు. అంకాలమ్మ తల్లి తిరునాళ్ల జరిగి నెల రోజులు కావటంతో అమ్మవారికి నెల పొంగళ్ళు సమర్పించుకున్నారు. గ్రామంలోని భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు. దేవాలయం వద్ద నిర్వాహకులు సాం స్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురికి గాయాలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో మైదుకూరు తాటిచెర్ల రోడ్డులో జరిగినా రెండు వేరువేరు ఘటనల్లో లారీలు ఢీకొట్టడంతో ఇరువురికి గాయాలపాలై ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే బొడ్డువానిపల్లి గ్రామానికి చెందిన కాలే గుర్రప్ప కొమరోలు నుండి ఎడవల్లికి పెయింటింగ్ పని నిమిత్తం వెళ్తూ ఎడమ కళ్ళు క్రాస్ రోడ్డు వద్ద లారీ ఢీకొట్టడంతో రెండు కాళ్లకు మరియు శరీరానికి తీవ్ర గాయాలై గిద్దలూరు డిజేఆర్‌లో చికిత్స పొందుతున్నారు. అలాగే అయ్యవారిపల్లె గ్రామ సమీపంలో పి.విష్ణువర్ధన్‌ను లారీ ఢీకొట్టిన సంఘటనలో చెయ్యి విరగడంతో ఆసుపత్రికి తరలించి జరిగిన రెండు ప్రమాదాలపై కేసుల నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన రెండు సంఘటన ప్రాంతాల్లో గతంలో కూడా ప్రమాదాలు జరిగి ఉండటం గమనార్హం. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని వాహన చోదకులకు తగిన సూచనలను కనిపించే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మోడీ ప్రధాని కావడంతో మొక్కులు తీర్చుకున్న బీజేపీ శ్రేణులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ముచ్చటగా మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సత్య కుమార్ గెలుపొంది. రాష్ట్ర హెల్త్ మిని స్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సంధ ర్భంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెల సిన సర్వ నరసింహ స్వామి దేవాల యం లో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్య క్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, వారి కుటుంబ సభ్యులు భవాని మొక్కులు చెల్లించుకున్నారు.